

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జిఓవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి 1, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 985 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 65.280 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టా 1000 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.813 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## దేవదేవుడి సన్నిధిలో అంగరంగవైభవంగా పుష్కరిణి ప్రారంభోత్సవం

- 2.5 కోట్లతో కోనేరును నిర్మించిన విపిఆర్ దంపతులు - వేమిరెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు.
- ఆధ్యాత్మిక సేవలు, దాతృత్వాన్ని కొనియాడుతూ పలువురి ప్రశంసలు.
- ఆధ్యాత్మిక సుగంధాలు వెదజల్లిన కొండ బిట్రగుంట ప్రాంతం పాల్గొన్న రాజ్య సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర







**బిట్రగుంట, మార్చి 1, ప్రభాతవార్త :** దేవదేవుని ఆశీసులతో, ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి పుష్కరిణి ప్రారంభం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, భక్తుల జయజయ ధ్వానాల మధ్య కొండ బిట్రగుంటలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల చేతులమీదుగా స్వామివారి పుష్కరిణి ప్రారంభం ఘనంగా సాగింది. పురాణ కాలం నాటి వైభవాన్ని, ఆధునిక సొబగులను రంగరించుకున్న ఈ పవిత్ర పుష్కరిణి ప్రారంభోత్సవ వేడుక ఆదివారం జరగగా.. భక్తులు భారీగా తరలివచ్చారు. పుష్కరిణి ప్రారంభం అనంతరం వేమిరెడ్డి దంపతులు ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదాలు అందించారు.

**వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ**

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామికి సేవ చేసుకునే భాగ్యం దక్కడం తన అదృష్టంగా అభివర్ణించారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని అవి సనాతన ఆధ్యాత్మిక వారసత్వానికి నిదర్శనాలన్నారు. గత ఏడాది ఆగస్టు 10న తాను శంకుస్థాపన చేసిన కోనేరును శరవేగంగా నిర్మించి స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారు తమకు ఇచ్చిన దాంట్లోనే ఇదంతా చేయగలుగుతున్నామని ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపి బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మరియు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ల కృషిని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రశంసించారు.

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ**

శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి కోనేరు పునఃనిర్మించే అవకాశం దక్కడం తమ పూర్వజన్మ సుకృతమన్నారు. శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో 2 కోట్ల పై చిలుకు వెచ్చించి కోనేరు పునఃనిర్మించి స్వామి వారికి కానుకగా యివ్వడం తమను వరించిన అదృష్టంగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎంపి బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మరియు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి లు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు.

**ఎంపి బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మరియు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ**

ఇన్నాళ్లకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్నాళ్లకు బిట్రగుంట కోనేరుకు మోక్షం లభించిందన్నారు. దాదాపు రెండు కోట్ల నిధులతో కోనేరు అద్భుతంగా తయారైందని కొనియాడారు. అలాగే పలువురు దాతలు ఆలయ అభివృద్ధికి చేస్తున్న కృషిని ఆయన ప్రస్తావించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేమిరెడ్డి దంపతుల ఆధ్యాత్మిక సేవలు మరియు వారి దాతృత్వాన్ని కొనియాడారు. రాజకీయాలోకొచ్చాక వేమిరెడ్డి దంపతులు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను వారు ప్రశంసించారు. నిస్వార్థ రాజకీయాలకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చిరునామాగా మారారని పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమం లో నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూపుకుమార్ యాదవ్, కావలి ఏఎంసి చైర్మన్ పోతూగంటి అలేఖ్య, నియోజకవర్గం, మండల పార్టీ కూటమి నేతలు పాల్గొన్నారు.

## నెల్లూరు జిజిహెచ్ అగ్ని ప్రమాద ఘటనపై స్పందించిన

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 1, ప్రభాతవార్త:** ఎంసిహెచ్ బ్లాక్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని, ఇందులో రెండు పడకలు కాలిపోయాయని అయితే ఎవరికి కూడా ఎలాంటి గాయాలు కాలేదని భద్రతా సిబ్బంది అందరూ అప్రమత్తంగా వ్యవహరించి రోగులను సురక్షితంగా బయటకు తరలించి, మొదటి అంతస్తులోని వేర్వేరు వార్డులు, ఐపీ బ్లాక్‌లో ఉంచాం అన్నారు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని చక్కదిద్దుతున్నాం అన్నారు. రోగులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని త్వరలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే చర్యలు మొదలుపెట్టామని కలెక్టర్ శుక్ల తెలిపారు. ఆసుపత్రిలోని అందరూ క్షేమంగా ఉన్నారని, ఎవరికి ఎటువంటి ప్రమాదం వాటిల్లలేదన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తునమని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## జిజిహెచ్ లోని ప్రసూతి విభాగంలో చెలరేగిన మంటలు

- ఎవరికి ఎలాంటి ప్రమాదం కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- రెండు ఏసీలు పేలడంతో జరిగిన ఘటన



**నెల్లూరు, మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ప్రసూతి విభాగంలో ఆదివారం సాయంత్రం ఏడున్నర గంటల ప్రాంతంలో రెండు ఏసీలు ఒకదాని తరువాత ఒకటి షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలిపోయాయి .దీంతో ప్రసూతి విభాగంలోని తల్లి పిల్లల వార్డులో దట్టమైన పొగ అలుముకుంది. పిల్లల తల్లులు బంధువులు భయాందోళనకు గురయ్యారు. రెండు ఏసీలు ఒకదాని తర్వాత ఒకటి పేలిపోవడంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. పొగలు కమ్ముకున్న కారణంగా వార్డులో ఉన్న మహిళలు అంతా చీకటి మయం కావడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో అయోమయంలో ఉండిపోయారు.ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## మంత్రి ఆనంను కలిసిన మేయర్ దంపతులు



**నెల్లూరు, మార్చి 1 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్‌కు నూతనంగా మేయర్‌గా ఎంపికైన దేవరకొండ సుజాత, మేయర్ భర్త దేవకొండఅశోక్‌లు ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నగరంలోని స్థానిక సంతపేటలోని ఆనం క్యాంపు కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. మేయర్ దంపతులు మంత్రి ఆనంను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. కార్పోరేషన్ అభివృద్ధి తోపాటూ, ప్రజా సమస్యల సాధనకు పాటుపడ ాలని , కూటిమి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని మంత్రి ఆనం మేయర్‌కు సూచించారు.

## సీమ ఎత్తి పోతల సాధనే ధ్యేయం కాకాణి



**నెల్లూరు, మార్చి 1, ప్రభాతవార్త :** కడప లోని మేడా కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన రాయలసీమ లిఫ్ట్ సాధన కోసంభవిష్యత్ కార్యాచరణ, కృష్ణా జలాలు పరివాహక ప్రాంతానికి చంద్రబాబు చేస్తున్న ద్రోహాన్ని తిప్పికొడదాం కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ జిల్లాల నాయకులతో కలిసి పాల్గొన్న ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధనే ధ్యేయంగా పనిచేస్తాం రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నెల్లూరు జిల్లా రైతాంగానికి మేలు చేకూరుతుంది శనివారం రాత్రి స్వామిని హంసవాహనంపై భక్తులకు కన్నులపండగగా రాయలసీమ, నెల్లూరు ,ప్రకాశం జిల్లాల లోని అన్ని నియోజకవర్గాల ఇన్ ఛార్జ్ లు,నాయకులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, కలిసి వచ్చే అన్ని పార్టీలను కలుపుకొని పోరాటం చేస్తాం కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, చంద్రబాబు మెడలు వంచి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సాధించేవరకు విశ్రమించం కాకాణి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పెన్నా డెల్టా ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత పెద్ద జలాశయాలైన సోమశిల, కండలేరు, జలాశయాలు ఉన్న జిల్లా, నెల్లూరు జిల్లా. సోమశిల, కండలేరు ,జలాశయాలకు పూర్తి సామర్థంలో నీరు నింపిన నాయకుడు స్వర్గీయ వైస్ రాజశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లా రైతాంగానికి సాగునీటి కష్టాలు తప్పడం లేదు.. నెల్లూరు జిల్లాలో సమృద్ధిగా, సాఫీగా, సంపూర్ణంగా, సాగునీరు అందాలంటే సీమ ఎత్తిపోతలు తప్పనిసరి. రాయల సీమ ఎత్తిపోతల పథకం అవసరాన్ని ప్రజలకు తెలియజేసేందుకు రిజర్వాయర్ల దగ్గరకు వెళ్తామంటే, ప్రభుత్వం పోలీసులను ఉసిగొలిపి అడ్డుకుంటున్నారు ఎవరు ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టినా, అడ్డంకులు సృష్టించినా, రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధనే ధ్యేయంగా రైతులతో కలిసి, అలుపెరుగని పోరాటం చేస్తాం రేవంత్ రెడ్డి మాటలు విని, చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసి, రైతాంగానికి తీరని ద్రోహం చేశాడు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించి రైతాంగ అవసరాలు తీర్చాలి. నెల్లూరు జిల్లా రైతాంగానికి సాగునీరు, త్రాగునీరు ,కష్టాలు లేకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో, పోరాటాలు చేసైనా సరే, సీమ ఎత్తిపోతల పథకాన్ని సాధించుకొని తీరుతాం

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**సంగం మార్చి 1 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం హయాంలో రెండో సారి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. మండలకేంద్ర మైన సంగంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరక్టర్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్ సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పారదర్శకంగా పని చేస్తుందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం హాయంలో వ్యవస్థలన్ని గాడిలో పడ్డాయని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నిత్యం అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత సరళతరం చేస్తు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతు గతంలో రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి మిల్లుల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు ప్రతి గ్రామంలో ను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని సంగం,మర్రిపాడు వంటి ప్రాంతాల్లో ఈనెల 10 వ తేది నుండి అధికారికంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలౌతుందని అన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో నిత్యం సమీక్షలు జరిపి ధాన్యం సేకరణలో జాప్య లేకుండా చూడాలని ఆదేశించినట్లు తెలిపారు. దళారులు లేదా మిల్లుల యజమానులు ప్రమేయం లేకుండా ప్రభుత్వమే నేరుగా రైతుల నుండి మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషనల్ అండ్ వెలెపేర్ డైరక్టర్ అబూరు రమేష్‌నాయుడు, ఆత్మకూరు మార్కెట్ కమీటి చైర్మన్ జనార్ధన్‌నాయుడు, బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి జిల్లా, ప్రాథమిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్ టిడిపి మండల పార్టీ అద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, నీటి సంఘం అద్యక్షులు బాబు, కర్నాటి రవీంద్రరెడ్డి, మెట్టు విజయకృష్ణారెడ్డి సొసైటీ డైరక్టర్లు జనార్ధన్‌రెడ్డి,పట్టాభిరామిరెడ్డి, నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి ,దువ్వూరు సొసైటీ ప్రెసిడెంట్ బండా హరికిషోర్‌రెడ్డి, కోటు కరుణాకర్‌రెడ్డి, పావళ్ళ రత్నయ్య, ఆత్మకూరు మార్కెట్ కమీటి డైరక్టర్ ఉక్కాల శ్రీనివాసులు, జెండాదిబ్బ నాయకులు కంచర్లనారాయణనాయుడు,మైనార్టీ అద్యక్షులు పఠాన్ ఫయాజ్, జెండాదిబ్బ నాయకులు నెల్లూరు పెంచలయ్య,వేణుబాలు,తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం

**సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన**





**అల్లూరు, మార్చి 1 ప్రభాతవార్త :** అల్లూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సెంట్రల్ లైటింగ్ పనులు శంకుస్థాపన కార్యక్రంలో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి సొంత నిదులతో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని ఎంపి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు ప్రారంభించారు.

అనంతరం రూ.90లక్షలతో అల్లూరులో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలత కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో **ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ** ఓఎన్‌జిసి కంపెనీ ఎస్ఆర్ నిధులతో ఈ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెలరోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ ప్రాంత వాసులకుగా అలూలరు అభివృద్ధి మా బాద్యతని తెలిపారు. రాజ్యసభ సభ్యులు **బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ** పాఠశాలలో డిజిటల్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిసుతన్నామని అలూలరు వాసిగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ బీదరవిచంద్ర మాట్లాడుతూ అల్లూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.30కోట్లు అవసరం అవుతాయని సహకరిచాల్సిందిగా ఇద్దరు ఎంపిలకు విన్నవించారు. సెంట్రల్‌లైటింగ్ పనులకు కృషి చేసిన ఎంపికి కృతజ్ఞతలు తెలిపారు. **ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ** కార్యకరతలకు అందుబాటుల ఉండే విధంగా సొంత నిదులు వెచ్చించి టిడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. అల్లూరు అభివృద్ధిలో బాగంగా రూ.90లక్షలు నిధులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు ఓఎన్‌సి కంపెనీ ఎంపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి స్థానిక టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ జాతర మహోత్సవం పత్రిక విడుదల



**చిల్లకూరు, మార్చి 1, ప్రభాతవార్త** మండలంలోని తూర్పు కనుపూరు గ్రామం నందు వెలసియున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ వారి జాతర మహోత్సవం ఆదివారం పత్రికను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విడుదల చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుండి జరుగు ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించడం సంతోషదాయకంగా జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఎంతో ప్రసిద్ధి చెందిన జాతర అని రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడం అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది కనుక భక్తుల్ని రద్దీని దృష్టిలో ఉంచుకొని చైర్మన్, అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలో రాష్ట్ర పండుగ కూడా ప్రకటించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి, ఈవో నవీన్ కుమార్, కమిటీ సభ్యులు అన్న మునిశేఖర్, నాయకులు ఒబ్బాయి శివకుమార్, మేకల కుమారు, బాలాజీ, సారంగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జీజీహెచ్ ఘటనపై జిల్లా విద్యుత్ శాఖ స్పందన

**ఏసీ బ్లాస్ట్ కావడం వల్లే ప్రమాదం**



**నెల్లూరు, మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో జరిగిన ఘటనపై జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం జీజీహెచ్ నుంచే స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆసుపత్రిలో మొత్తం విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేదని స్పష్టంగా తెలిపారు. ప్రసూతి వార్డులోని ఒక రూమ్‌లో మాత్రమే ఏసీ బ్లాస్ట్ కావడం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగిందని, దాని ప్రభావంతో ప్రక్కనే ఉన్న బెడ్స్‌పై రవ్వలు పడి ఒకటి రెండు బెడ్ లు కాలిపోయినట్లు వివరించారు. ఈ ఘటన ఆ రూమ్ వరకే పరిమితమైందని, ఆసుపత్రిలోని మిగతా అన్ని వార్డులకు విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతోందని ఆయన తెలిపారు. సమాచారం అందిన వెంటనే తాను తక్షణమే జీజీహెచ్‌కు చేరుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి నారాయణతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని, అవసరమైన చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

## కనుమరుగై పోతున్న చేనేత రంగాన్ని కాపాడుకుందాం



**కోవూరు మార్చి 1, ప్రభాతవార్త :** 76 లక్షల రూపాయల కేంద్ర నిధులతో పాటూరు చేనేత క్లస్టర్ సాకారం. పాటూరు, గుమ్మళ్ళ దిబ్బ గ్రామాలకు చెందిన దాదాపు 200 కుటుంబాలకు ఈ చేనేత క్లస్టర్ వల్ల లబ్ది. తొలి విడతగా 90 శాతం సబ్సిడీతో 84 చేనేత కుటుంబాలకు ఆధునిక నేత పరికరాలు అందజేత. చేనేత ఉత్పత్తులపై 5 శాతం GST ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ నేతన్న లకు ప్రోత్సాహకం. చేనేత కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య భీమా సౌకర్యాన్ని త్వరలో అమలు చేయబోతున్నాం. నేతన్నలకు మాడ్రన్ డిజైన్లలో ప్రత్యేక శిక్షణ యివ్వాలన్న అవసరాన్ని గుర్తించి 5 కోట్లతో వ్యయంతో 4 వీవర్స్ కార్యశాలలు ఏర్పాటు. 30 ఏళ్ళ అనంతరం ఇఫ్కో కిసాన్ సెజ్ లో కదలిక రావడం కోవూరు నియోజకవర్గ యువత అదృష్టం. షుగర్ ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయి లు చెల్లించేందుకు కృషి. కూటమి ప్రభుత్వ పాలన లో చేనేత రంగ పూర్వ వైభవానికి కృషి.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఅమలు చేస్తున్న పథకాలను సద్వినియో గం సద్వినియోగం చేసుకోవాలని కోరారు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. చేనేత కుటుంబాల కు ఆధునిక నేత పరికరాలు అందచేసే కార్యక్రమం లో పాల్గొనేందుకు విచ్చేసిన వేమిరెడ్డి దంపతులకు స్థానిక చేనేత కార్మికులు,కూటమి పార్టీల కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కలిసి చేనేత కుటుంబాలకు చేనేత క్లస్టర్ అమలులో భాగంగా 90% సబ్సిడీతో 84 చేనేత కార్మికులకు ఆధునిక నేత పరికరాలతో పాటు 25 మంది లబ్ధిదారులకు 20 వేల సబ్సిడీతో 25 లక్షల ముద్రా రుణాల చెక్కులను అందచేశారు. **ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ** పాటూరు, గుమ్మళ్ల దిబ్బ చేనేత కార్మికుల దశాబ్దాల కలగా మిగిలిన చేనేత క్లస్టర్ తన హయాంలో సాధించడం సంతోషంగా ఉందన్నారు. చేనేత క్లస్టర్ ద్వారా నేతన్నలకు 76 లక్షల మేర లబ్ది జగనుందని తొలి విడతలో భాగంగా 28 లక్షల అర్హులైన 84 మంది నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక నేత పరికరాల అందచేస్తున్నట్టు పేరొకొన్నారు. మలి విడతలో చేనేత కార్మికులు కట్టాల్సిన 10% మొత్తాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చెల్లిస్తారని ఆయ న నేతన్నలకు హామీ యిచ్చారు. చేనేతల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని వివిధ సబ్సిడీలు వర్తించే సంక్షేమ పథకాల గురించి అధికారులు చేనేత కార్మికులకు అవగాహన కల్పించా లని సూచించారు. చేనేతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పథకాలను సాధనకై కృషి చేస్తా నని ఎంపివేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హామీ యిచ్చారు. **అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి లోకేష్ చేనేత కార్మిక పక్షపాతులని అందుకే చేనేత ఉత్పత్తులపై 5 శాతం GST ని భరిస్తూ నేతన్నల కు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. విశాఖపట్నంలో మెగా యూనిటి హ్యాండ్ లూమ్ మాల్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా నుంచి వారి నేత ఉత్పత్తులు విక్రయించుకునేలా అవకాశం కల్పించిం దని రానున్న ఏప్రియల్ మాసం నుంచి చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. చేనేత ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ కల్పించాలంటే నేతన్నలకు మాడ్రన్ డిజైన్లలో ప్రత్యేక శిక్షణ యివ్వాలన్న అవసరాన్ని గుర్తించి 5 కోట్లతో వ్యయంతో 4 వీవర్స్ కార్యశాలలు ఏర్పాటుచేస్తున్నా రంటూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత సంక్షేమం విధానాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. చేనేత కార్మికులకు అండగా ఉంటానని ఆమె హామీ యిచ్చారు.

30 ఏళ్లుగా కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్ లో కదలిక తెచ్చిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడు దని సెజ్ లో గాయత్రి రెన్యూబుల్ ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ శంఖుస్థాపన కోవూరు యువత పాలిట స్వర్ణయుగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. కిసాన్ సెజ్లో త్వరలో రానున్న టాటా సోలార్ పవర్ తదితర పరిశ్రమల వివరాలను ఆమె తెలిపారు. కోవూరు యువత ఉద్యోగాల కోసం పొరుగు రాష్టాలకు వెళ్లాల్సిన అవసరం రాదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. షుగర్ ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయిలు చెల్లించేందుకు కృషి చేస్తానన్నారు. తనను భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించిన కోవూరు ప్రజల రుణాన్ని కోవూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానన్నారు. RDS పథకంలో భాగంగా 2 కోట్ల 50 లక్షలతో విద్యుత్ లైన్స్ ఆధునీకరించామని ఇకపై కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, అడిషనల్ డైరెక్టర్ ప్రసాద్ రావు, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు యాకశిరి వెంకటరమణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షులు నాగారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక నాయకులు పిచ్చుక మధుసూదన్ రావు, చింతలపూడి పెంచలయ్య, తాటిపర్తి విజయకుమా ర్, మైనారిటీ నాయకులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది :



**గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూట మి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిం చిందన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టింది. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5 జిస్మార్ట్‌ఫోన్లు అందించిందని, ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయి. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితం అన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. అంగన్వాడీ సెంటర్‌కు టివి ఆర్‌ఓలు, టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు,ఆటవస్తువులు, పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుంది. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనుందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని, వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. నియోజవర్గంలో దాదాపుగా 21 అంగన్వాడీ పోస్టులు ఇచ్చామని, గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళిందన్నారు. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉంది.

## జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి అండగా నిలుస్తాం



**మనుబోలు మార్చి 1 ప్రభాతవార్త** జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ అండగా నిలుస్తుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పెనుబాల ప్రసాద్ అన్నారు. ఆదివారం మనుబోలు మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డువద్ద జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతు 4 వందల రూపాయాల తోస భ్యత్వం తీసుకుంటే కార్యకర్తకు భీమా వర్తిస్తుందని అన్నారు. చనిపోతే 20 లక్షలు ఏదైనా ప్రమాదం జరిగితే కొంత భీమా వస్తుందని ఆయన వివరించారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు తమ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. ఈసారి 5 వవిడతలో సభ్యత్వ నమోదు జోరుగా సాగుతుందని అన్నారు. ఉద్యమి సాదక్ ప్రధాని అన్న పేర్లతో నమోదు చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో అందరు పాల్గోని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఆయన వెంట పెనుబాక మహేష్ ఖాదర్‌వల్లి, ఎస్‌కె జాఖీర్, ఉదయ ,కోటేశ్వర్‌రెడ్డి సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## నెల్లూరులో ఘనంగా నిర్వహించిన విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగుల 12వ సర్వసభ్య సమావేశం



**నెల్లూరు, మార్చి 1, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు జిల్లా విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 12వ సర్వసభ్య సమావేశం ఆదివారం నెల్లూరు నగరంలోని విద్యుత్ భవన్‌లో ఉన్న స్కాడా కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు మార్గదర్శకులుగా వ్యవహరించిన పూర్వపు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్లు కలాల రంగనాథం, పొంగూరు గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలాల రంగనాథం మాట్లాడుతూ ఎంతో చక్కగా సమావేశాన్ని ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యుత్ సంస్థలో పని చేయడం ఒక అదృష్టమని, అదే విధంగా పదవీ విరమణ పొందడం కూడా అదృష్టమేనని పేర్కొన్నారు. ఉద్యోగి ఏ రోజున రిటైర్డ్ అవుతాడో, ఆ రోజే అతనికి రావాల్సిన అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను అందించడం జరుగుతుందని, ఇలాంటి వ్యవస్థ దేశంలో మరే సంస్థలోనూ ఉండదని తెలిపారు. పొంగూరు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగులందరికి మెడికల్ స్కీం అందుబాటులో ఉందని, ఆరోగ్య విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. డిపార్టుమెంట్ రిటైర్డ్ ఉద్యోగులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి ఉందని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘంలో సభ్యత్వం తీసుకొని తమ సమస్యలను సంఘం నాయకుల దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తనను కలవవచ్చని ముందుగానే స్పష్టంగా తెలియజేశారు. అలాగే విద్యుత్ భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించాలని సభాముఖంగా కోరుతున్నట్లు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, టెక్నికల్ అధికారి బాలచంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టౌన్)శ్రీధర్, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు అనిల్ కుమార్, శివప్రసాద్, సంపత్, అయ్యర్, అలాగే సంఘ సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమా అసోసియేషన్ నాయకులు కేవీ శేషారెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల కోసం మెడికల్ క్యాంపు ప్రారంభం సమావేశం సందర్భంగా ఎనెల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినమెడికల్ క్యాంపును జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం ప్రారంభించారు. ఈ క్యాంపులో రిటైర్డ్ ఉద్యోగులకు 2డి ఎకో, రక్తపోటు, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.

## బైపాస్‌రోడ్డును ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు,మార్చి1 ,ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో బైపాస్‌రోడ్డు నిర్మాణాన్ని ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకస్మింగా తనిఖీ చేశారు. అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల్లో మరింత వేగం పెంచి రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు మంత్రి సూచించారు. ఈసందర్భంగా మంత్రి కాన్వాయ్‌ని చూసి పరుగెత్తుకుంటూ వచ్చిన స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులను చూసి కాన్వాయిని ఆపిన విద్యార్థులకు మంత్రి ఆనం ఆల్‌దబెస్ట్ చెప్పారు. పరిక్షలన్నీ ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా రాయాలని, ఉత్తమ మార్కులతో ఆత్మకూరుకు మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ అమర వీరులకు జోహర్లు



**కలువాయి మార్చి 1 ప్రభాతవార్త** ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి మంద వెంకటేశ్వరరావు మాదిగ సూచనల మేరకు ఎస్‌సి వర్గీకరణసాధనలో మూడు దశాబ్దాల పాటు జరిగిన ఉద్యమంలో మాదిగ జాతి కోసంతన ప్రాణాలు అర్పించిన మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షులు దండు భార్గవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగావారిని స్మరించుకుంటు వారి త్యాగాలు గుర్తు చేసుకుంటు కలువాయిలోని అరుంధీయ వాడలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు .ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల్యాక్షులుదండు బార్గవ్ రాజా,రవి శంకర్,హరి,వినోద్ వెంకట రమణా,ప్రశాంత్ పెంచల నరసయ్య విద్యార్దులు పాల్గోన్నారు.

## ఇంటిపన్నుల వసూళ్ళు వేగవంతం చేయాలి



**చేజర్ల మార్చి 1 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యద ర్శలు ఇంటి పన్ను వసూళ్ళు వేగవంతం చేయాలని జిల్లా పంచాయితీ అధికారి డి.వసుమతి సూ చిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం పంచాయితీ కార్యదర్శలతో ఇంటి పన్ను పసూలు పైసమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతు ఇంటిపన్ను వసూలు పైప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. 14 వ తేది లోపు నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని కార్యదర్శలనుఆదేశించారు. ఎంపిడిఒ జి అమర్, పంచాయితీ కార్యదర్శలు పాల్గోన్నారు.

## కేజిబి పాఠశాలలో వసతులు లేవంటు విద్యార్దుల ఫిర్యాదు



**సీతారామపురం మార్చి 1 ప్రభాతవార్త** సీతారామపురం మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాలలో విద్యార్దులు వసతుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. పైకి చూడడానికి నూతన భవనాలు ఎంతో రంగురంగుల పెయింటింగ్‌తో సుందరంగా కనిపించే కస్తూరిబా బాలికల విద్యాలయంలో లోపల మాత్రం అసంపూర్తిగా అరకొర వున్న సౌకర్యాలతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకస్మిక తనిఖీతో విద్యార్దులు తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. ఎమ్మెల్యే తనిఖీ సమయంలో ప్రిన్సిపల్ లేకపోవడంతో లోపాలు బట్టబయలు అయ్యాయి. గత రెండు నెలలుగా ఆర్‌ఓ ప్లాంట్ పనిచేయకపోవడంతో కుళాయి నీరు త్రాగుతున్నామని సీతారామపురం మండలంలో క్లోరైడ్ సమస్య ఉన్నప్పటికి ఆర్‌ఓ ప్లాంట్ రిపేరి చేయించకపోవడంపై ఎమ్మెల్యే సిబ్బందిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా వారానికి ఒక్కసారి మాత్రమే పెట్టే చికెన్ కూరలో కూడా నాణ్యత లేకుండా సరిపగా పెట్టడం లేదని ఫిర్యాదులు చేశారు. ఈసందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే చర్యలు చూపడతామని అన్నారు.

## సోమిరెడ్డి నీది ఒక బ్రతుకేనా.. నువ్వు ఒక మనిషివేనా కాకాణి
### సోమిరెడ్డికి సవాల్ విసిరిన కాకాణి
### సోమిరెడ్డి ,కాకాణి పై చేసిన వ్యాఖ్యలకు స్పందించిన కాకాణి



**నెల్లూరు, మార్చి 1, ప్రభాతవార్త :** సోమిరెడ్డి బ్రతుకు నీతి, నిజాయితీ, అయితే సోమిరెడ్డికి దమ్మూ ,ధైర్యం, ఉంటే నేను ఎప్పుడైనా సోమిరెడ్డి తో మోటుకోవడానికి సిద్ధం సోమిరెడ్డి పోలీసు రక్షణ లేకుండా, ప్రభుత్వ మద్దతు లేకుండా ,పార్టీ పరంగా కానీ, వ్యక్తిగతంగా కానీ, నన్ను నిలదీయడం కాదు ,నా ఎదురుగా వచ్చి నిలబడగలడా సోమిరెడ్డికి సవాల్ విసిరుతున్నానీతో పోటీ పడడానికి, నీతో కుస్తీ పట్టడానికి, నీతో మోటుకోవడానికి, రెజ్లింగ్ కైనా సిద్ధం, బాక్సింగ్ కైనా సిద్ధం, సోమిరెడ్డి నువ్వేమైనా బ్రూస్లీ అనుకుంటున్నావా, పెద్ద బలాద్యుడువు అనుకుంటున్నావా నీ కథ శ్రీనివాస్ మహల్ దగ్గర మహిళలు దగ్గర చెప్పు దెబ్బలు తిన్నట్టు కాదునువ్వు నాకు ఎదురుగా వస్తే, నా అసలు సిసలు దెబ్బ , నీకు రుచి చూపిస్తా

సోమిరెడ్డి నువ్వు నోరు మూసుకుని మర్యాదగా ఉంటే, గౌరవంగా ఉంటుంది ఇతరుల ఆస్తులకు పుట్టిన నువ్వు ,నీది ఒక బ్రతుకు లాగా మాట్లాడుతున్నావా సర్వేపల్లి లో చిన్న పిల్లవాడిని అడిగిన నీ అవినీతి బ్రతుకు, నువ్వు బ్రతుకుతున్న సిగ్గుమాలిన, నీతి మాలిన బ్రతుకు చూసి నీ ముఖాన ఛీ కొడుతున్నారు గుర్తుంచుకో సర్వేపల్లి ప్రజలు నీవు చేసే అవినీతి పనులకు నీ ముఖాన వేసే ఉమ్ముకు వరదలా కొట్టుకుపోతావ్ జాగ్రత్తనోరు అదుపులో పెట్టుకుని మాట్లాడడం నేర్చుకో, నీ అవినీతి బట్టబయలైనప్పుడల్లా ఒక కొత్త రాగం ఎత్తుకొని మాట్లాడడం నీకు అలవాటు కాగితాల పూరు దగ్గర పొలం నువ్వు కాజేయాలని చూసి, వీలుకాక, నుడాకు అప్పగిస్తున్నాను అంటూ హడావిడిగా కాకమ్మ కబుర్లు చెబుతున్నావు నీకు సిగ్గు, ఎగ్గూ, ఉంటే కాకుటూరు శివాలయం భూములు ఆక్రమించి రోడ్డు వేసిన లేఅవుట్ యజమాని దగ్గర నువ్వు డబ్బులు తీసుకోలేదని శివుని ఎదుట ప్రమాణం చెయ్‌నీది ఒక బ్రతుకు నువ్వు ఒక మనిషివా మాట్లాడడానికినిన్ను నేను హెచ్చరిస్తున్నా నోరు అదుపులో పెట్టుకో వళ్ళు జాగ్రత్తగా పెట్టుకో నోరు పారేసుకుంటే తిరగలేవు జాగ్రత్త ఖబర్దార్ సోమిరెడ్డి, ఇది నా హెచ్చరిక

## శ్రీరామచంద్రుని అవతారంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడు



**బిట్రగుంట మార్చి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీరామచంద్ర అవతారంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి హనుమంత వాహనంపై కొండ బిట్రగుంట పాత బిట్రగుంట పురవీధుల్లో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. కనుల పండుగ జరిగిన ఈ ఉత్సవంలో భక్తులు పాల్గొని స్వామి వారి తన్మయత్వం చెందారు.

## సండే వస్తే కాంట్రాక్టర్ల ముసుగులో నాయకులకు పండగే
### వరిణి చెరువులో మట్టి తరలింపు
### రెవెన్యూ అనుమతుల పేరుతో పట్టపగలే దోపిడీ



**విడవలూరు,మార్చి1 ప్రభాతవార్త:** మండలంలోని వరిణి చెరువు నుండి పట్టపగలే వావిళ్ళ గ్రామానికి జెసిబి యంత్రం ద్వారా ట్రాక్టర్లతో వందల ట్రిప్పుల ప్రభుత్వ చెరువు మట్టిని, కాంట్రాక్టర్ల ముసుగులో నాయకులు తరలిస్తున్నారు. ఈ వరిణి చెరువు భూమికి సంబంధించి రెండు గ్రామాల ప్రజలకు వివాదాలు జరిగి ఉన్నప్పటికీ ఆ భూమిలో ఎవరు కూడా దిగరాదని ఆదేశాలు జారీ చేసి ఇప్పటికే సుమారు మూడేళ్ల అవుతున్నది. అప్పటినుండి ఆ భూములు అలానే ఉన్నాయి. ఇప్పుడు చెట్టు పేరుతో కాయలు అమ్ముకున్నట్లుగా మండలంలో కొంతమంది నాయకులు సండే రోజు అధికారులు అందుబాటులో ఉండరు..అడిగే వారు లేరని..? అదును చూసుకొని ఆక్రమంగా మట్టి తరలిస్తున్నారు. ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారులకు ప్రజానికం సమాచారం ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నాయకుల కొమ్ము కాస్తున్నారు. వర్షాకాలంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణం సుమారు రెండు అడుగులు వర్షపు నీరు నిల్వ చేరుతుంది. దాంతో ప్రజలకు అధికారులకు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. మండల ప్రజలకు అతి కీలకమైన తహశీల్దార్ కార్యాలయంను అధికారులు అభివృద్ధి పరచాలనుకుంటే అదే వరిణి చెరువు నుండి మట్టి తరలించి అభివృద్ధి చేసే బాధ్యత వారికి లేదా అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.కావలి ఆర్డిఓ రాజశేఖర్ వివరణ వరిణి చెరువు నుండి మట్టి తరలింపు విషయాన్ని స్థానిక తహశీల్దార్ కు తెలిపి వివరాలు సేకరించి మట్టి తరలింపు ఆపడం జరుగుతుందన్నారు.

## మారకపోతే మీ బతుకులు ఇంతే



**కోవూరు మార్చి 1 ప్రభాతవార్త.** కోవూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానితులుగా కేడీలుగా రికార్డులు ఎక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని ఎస్ఐ ముత్యాలరావు తీవ్రస్థాయిలో హెచ్చరించారు కోవూరులోని సర్కిల్ కార్యాల ప్రాంగణంలో ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికైనా మీరు మారకపోతే మీ బతుకులు ఇంతేనని మారితేనే మీ బతుకులు బాగుపడతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

## అందరికీ నమస్కారం!



**కోవూరు మార్చి 1 ప్రభాతవార్త** ఈ రోజు కోవూరు గ్రామం నందు గల గుమ్మల దిబ్బ ఎస్సీ కాలనీలో గల రామాలయం దగ్గర కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విబిజి రామ్ జి ఉపాధి హామీ పథకం గురించి జరిగిన కార్యక్రమంలో కిసాన్ మోర్చా విభాగం రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నికంటి సీనయ్య గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథరెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శులు వినయ్ నారాయణ గారు, నాగరాజు గారు, శరత్ కుమార్ గారు, జిల్లా అధ్యక్షులు తిరకాల మోహన్ బాబు గారు, జిల్లా ప్రధాన కార్యదర్శులు హర్షవర్ధన్ గారు, గాదిరాజు చక్రవర్తి గారు, మండల అధ్యక్షులు నెల్లూరి రమణారెడ్డి గారు,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మర్రిబోయిన అనిత గారు, జిల్లా ఎస్టీ మోర్చా కత్తి మణి గారు, బిజెపి సీనియర్ నాయకులు మునిరత్నం నాయుడు గారు, బిజెపి కోవూరు మండల అధ్యక్షులు పోలిశెట్టి సుబ్బారావు గారు, మండల నాయకులు, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు గుమ్మల దిబ్బ నియోజకవర్గ ప్రజలు పాల్గొనడం జరిగింది.కుమారస్వామి గారు ఇతర కిసాన్ మోర్చా నాయకులు విబిజి రామ్ జీ గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, అదేవిధంగా ఉపాధి హామీ పథకం (మన్రేగ) కాంగ్రెస్‌వారు ప్రచారం చేస్తున్నట్టుతీసివేయబడలేదు అంతకుమించిన పారదర్శకమైన విబిజి రామ్ జీ అనే పేరున పునరుద్ధరించబడింది అని వివరించడం జరిగింది.

## శ్రీ సాయిదర్బార్‌లో వేడుకగా అగ్నిగుండ మహోత్సవం



**నెల్లూరు,మార్చి1 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక బాలాజీనగర్, పద్మావతి నగర్ లోని శ్రీసాయిదర్బార్ అద్దాల సాయిబాబా మందిరంలో శ్రీపాండురంగస్వామి ఆనంద అగ్ని గుండ మహోత్సవాన్ని వేడుకగా నిర్వ హించారు.గురువులక్ష్మీసాయి, బల్లి శీను,తులసీ రామ్, కృష్ణదాసుల సహకారంతో 4వ సారి నిర్వహించిన ఈ అగ్నిగుండంలో జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 30మది పండిరి భజన గురువుల ఆధ్వర్యంలో భక్తులు పండరీ భజనలు గావించారు.శ్రీ లక్ష్మీనరసిహస్వామి అవ తారం, శ్రీకృష్ణ లీలలు, ఘొరాకుంబార్ ఘటం,ఉగ్రనరసింహ దండకం అందరికి విశేషంగా ఆకట్టుకు న్నాయి.అనంతరం స్వామి వారి భక్తులు రంగా పాండురంగా అంటూ అగ్ని గుండ ప్రవేశం చేశారు . ఈ కార్యక్రమంలో సాయి దర్బార్ మందిరం చైర్మన్ మధుసాయి, గౌరవసలహాదారులు పాబోలు రామసుబ్బయ్య, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## నలంద వరల్డ్ హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన క్విజ్ పోటీల్లో వెంగళరావు నగర్‌కు చెందిన నలంద వరల్డ్ స్కూల్ విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకొన్నారు. ఈ స్కూల్‌కు చెందిన విద్యార్థులు నిరూప్ 8వ తరగతి, నోమేష్ 9వ తరగతి, రితేష్ పదవ తరగతి విద్యార్థులు ద్వితీయ స్థానాలు సాధించారు. అనేక మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు పొందినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ పహీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్‌డే సందర్భంగా ప్రతిభను చూపి బహుమతులు పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి సామాజిక సమస్యలపై అవగాహన కలిగిఉండాలన్నారు. ప్రతి విద్యార్థి దృడసంకల్పంతో ఉన్నత లక్ష్యాలత విద్యాను అభ్యసించి లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరీదాబేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త :** కావలి తథాగతుడు విశ్వోదయ రూపశిల్పి, డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి 1951-52 సంవత్సరంలో స్థాపించిన గొప్ప విద్యాసంస్థ అయిన విశ్వోదయ మహావృక్షంలో ఒక్క కొమ్మగా 1958నుంచి వికసించిన విశ్వోదయ బాలుర పాఠశాల 2008లో స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకొని ప్రసుతతం 67వ వార్షికోత్సవం జరుపుకోవడం జరిగింది. పాటశాల కరస్పాండెంట్ వి.విజయశంకర్‌రెడ్డి అధ్యక్షతన దొడ్ల రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్,ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ.ఉమా చంద్‌లు ముఖ్య అతిదులుగా పాల్గొని మాట్లాడారు.



ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుకు, విశ్వోదయ వంటి ఆదర్శ పాఠశాలలో చదువకు ఎంత తేడా ఉంటుందని తెలిపారు. పూర్వపు హెచ్‌ఎం చాకల కొండ శారద, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండ రెడ్డి మాట్లాడుతూ విశ్వోదయ పాఠశాల విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించడం ఒక అదృష్టంగా బావిస్తున్నారన్నారు.గత విద్యాసంవత్సరంలో ప్రథమునిగా నిలిచిన విజయ్‌కుమార్‌కు వితరణ శీలులైన ఎందరో దాతలు ఇచ్చిన క్యాష్ ప్రూజలు క్రీడా పోటీలు, సహ విద్యాంశాలు పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్వించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఉపాధ్యాయులు సిహెచ్ బ్రహ్మయ్య, టి.హరిక్రిష్ణలు ప్రదర్శించిన నాటిక ప్రేక్షకులను ఆకట్టుకొన్నాయి. హెచ్‌ఎం ద్వారకనాథ్ చౌదరి పాఠశాల వార్సిక నివేదికలను సమర్పించారు. అదే విధంగా పదవీవిరమణ పొందనున్న హందీ పండిట్ గోవిందు కళ్యాణిని ఘనంగా సత్కరించారు. విద్యార్థులు పురప్రముఖులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై దాడిని ఖండించి శాంతిని నెలకొల్పాలి



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త :** ఇరాన్‌పై దాడిని ఖండించి శాంతిని నెలకొల్పి భారత్‌పై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేయడం జరిగింది. సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి పుసులేటి పెంచలయ్య, నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, న్యాయవాది కరవది భాస్కర్, సిఐటియు పట్టణ కార్యదర్శి పి. తిరుపాలులు మాట్లాడారు. ఏకపక్షంగా ఇజ్రాయిల్ అమెరికా అండతో ఇరాన్‌పై దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండించాయి. ఇరాన్‌లో ఉన్న సహజవనరులపై ఇందన నిల్వల కోసమే ఈ దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఇరాన్ సార్వభౌమత్యం దెబ్బతీసే విధంగా జరుగుతున్న దాలను ఖండించాలని పిలుపునిచ్చారు. అమెరికా ప్రపంచ పెత్తనం కోసం ప్రపంచ దేశాల్లో ఉన్న సహజ వనరుల దోపిడి కసం ఐక్యరాజ్యసమితి నియమాలను కూడా తుంగలో తక్కిందన్నారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడిని భారత్ ఖండించాలని డిమాండ్‌చేశారు. అమెరికా దిగుమతులపై సుంకాలనీ తీసి కేంద్ర ప్రభుత్వం దాసోహం చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా భారతదేశంలో అమెరికా ఆంక్షలను అమలు చేయకుండా దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడాలన్నారు.

## హంసవాహనంపై దర్శనమిచ్చిన శ్రీవెంకటేశ్వరస్వామి



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త** : కావలి కచేరిమిట్ట బాలాజీ వీధిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 7 వరకు అత్యంత వైభవంగా జరుగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామిని హంసవాహనంపై భక్తులకు కన్నులపండగగా దర్శింప చేశారు. ప్రజలు, భక్తులు స్వామిని దర్శించుకొని పూజలు చేసి, నైవేద్యాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవం జరిగే ప్రాంతమంతా గోవిందనామస్మరణలతో మారుమ్రోగింది. ఆలయ అధ్యఓఉలు అన్నవరం వెంకటసత్యనారాయణ, ప్రధాన అర్చకులు బుర్ర శేషాచార్యులు, పాలకమండలి సభ్యులు నరహరి, హరిబాబు, తిరువీది ప్రసాద్, తిరువీది బ్రహ్మయ్య, మారుతిరావు, హనుమకుమార్, అలహరి నరసింహరావు, కరుణాకర్, మదు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సైన్స్ వారోత్సవాలు



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త :** పట్టణంలోని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తట వెంకటేశ్వరు అధ్యక్షతన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మండపంల గత వారం రజులుగా నిర్వహిస్తున్న సైన్స్ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. మొదటగా సివిరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎంవి.చలపతి డాక్టర్ చెన్నుప్రసాద్, డాక్టర్ పి.శివప్రసాద్, ఐఎంఏ ట్రెజరర్ ఇ.వెంకటేష్‌లు పాల్గొని మాట్లాడారు. నిత్యజీవితంలో ఎదురయ్యే ప్రతి అంశాన్ని ప్రశ్నార్థక దృష్టిలో చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యాసరచన జూనియర్, సీనియర్ విభాగంలో ఆంధ్రకేసరి పాఠశాల, ఐపీఎస్‌ప ఆతవాల ఎల్రక్టాన్ జూనియర్, సీనియర్ విభాగాల్లో వివిఎస్‌పిఎస్‌ఆర్ మున్సిపల్ పాఠశాల, వివిఎస్ పాఠశాలలతో పాటు పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. వీరికి బహుమతులు ప్రధానం చేశారు. జనవిజ్ఞాన వేదకి నాయకులు ఆకుల రమణయ్య, ప్రదర్శించిన మ్యాజిక్‌షో ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. పట్టణ జెవివి గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి,హరినాథ్ కోశాదికారి సుబ్బరామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి, జానకిరామ్, పటటణ ఉపాధ్యఉలు కందికట్టు నారాయణ, కె.హరినారపరెడ్డి, శ్రీకార్ల వెంకయ్య, కల్లయ్య, కార్యదర్శి శారద, రాయపాటి దిలీఫ్ కుమార్,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపిజేఏసి జిల్లాశాఖ వైస్ ఛైర్మెన్‌గా సుదర్శనం ఎంపిక



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త** : ఏపీ ఎన్‌జిహోమ్ నందు ఆదివారం ఏపీ జేఏసి నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఏపిజేఏసి ఉద్యోగ, ఉపాధ్యా, కార్మిక పెన్షనర్ల ఐక్యకార్యాచరణ సమితి నెల్లూ జిల్లా శాఖ జిల్లా వైస్ ఛైర్మెన్‌గా ఎస్టీయూ నెల్లూరుజిల్లా శాఖ అధ్యక్షులు కావలి రూరల్ మండలం రుద్రకోట ఎంపీపీఎస్(డిపిఈపి) పాఠశాలలో ఎస్‌జిటిగా పనిచేయుచున్న ఎం.సుదర్శనంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఎం .సుదర్శన్ మాట్లాడతూ ఏపీజేఏసి ద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగు తుందని తెలిపారు. నాకు ఈ అశాకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న
### రంగనాథం కుటుంబ సభ్యులు



**నెల్లూరు, మార్చి 1 ప్రభాతవార్త-విద్య** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఎస్‌పీడీసీఎల్) పూర్వపు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కే.రంగ నాథం కుటుంబ సమేతంగా నెల్లూరు నగరంలోని శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయంను సందర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ నెల్లూరుకు వచ్చిన ప్రతి సారి రాజ రాజేశ్వరి అమ్మవారిని దర్శించుకో వడం ఎంతో ఆనందంగా, మన స్సుకు శాంతినిచ్చేదిగా ఉంటుందని తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఎల్లవేళలా ఉం డాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టౌన్)శ్రీధర్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టెక్నికల్) బాలచంద్ర, రిటైర్డ్ ఏడీ రాఘవయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, మార్చి1, ప్రభాతవార్త- వైద్యం** విద్యుత్ భవన్ నందు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఎస్‌పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల నుండి నేరుగా సమస్యలను స్వీకరించి, వాటిని సత్వరంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 8.30గంటల నుండి 9.30గంటల వరకు వినియోగదారులు 0861- 2320427 నెంబర్‌కు ఫోన్ చేసి తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నాగదేవతకు ప్రత్యేక పూజలు



**కొడవలూరు, మార్చి 1ప్రభాత వార్త :** మండల కేంద్రం నార్త్ రాజుపాలెం రైల్వే గేటు ప్రాంతంలో వెలసియున్న నాగదేవతకు ఉదయం అభిషేకాలు,కుంకుమ అర్చన, విశేష పూజలు చేశారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారి గుడికి వచ్చి ప్రదక్షిణలు చేసి వారి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు, సేవకులు పాల్గొన్నారు.

## క్షత్తగాత్రుడికి వైసీపీ శ్రేణులు బారీ మొత్తంలో ఆర్థిక సహాయం



**బిట్రగుంట మార్చి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటకు చెందిన జస్టిస్ ఫ్రాన్సిస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నెల్లూరు అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జస్టిన్ ఫ్రాన్సిస్ వైద్య ఖర్చుల నిమిత్తం బోగోలు మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించినటువంటి డబ్బులు 131500 రూపాయలు అపోలో హాస్పిటల్ లో వారి కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగినది ఈ పుణ్య కార్యంలో పలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున మండల వైసీపీ పార్టీ శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వైసీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, ఎంపీటీసీ ఏకె. సుందరరాజు తదితరులు పాల్గొన్నారు.

